



పాతసినిమాలకు సంబంధించిన విశేషాలు.. నటీనటుల గురించి, సినిమాల గురించి, సాంకేతిక నిపుణుల గురించి.. వగైరా..వగైరా. ప్రతినెలా ఓసారి అలనాటి సినీరంగంలోకి తొంగిచూద్దాం

# 'గాంధి ' చిత్రనిర్మాణం

## ఎమ్.భక్తవత్సల

### ( విజయచిత్ర నుంచీ పునర్ముద్రణ)


నవంబరు 1979లో, కేంద్ర సమాచార శాఖ నన్ను ఒక విషయంగా ఢిల్లీ రమ్మని రాసింది. అప్పుడే రిచర్డ్ అటెన్‌బరోకు పరిచయం చేస్తూ, అతని 'గాంధి' చిత్రనిర్మాణం గురించి చర్చ చెయ్యాలని సమాచార శాఖ కోరింది. నాతోపాటు మరి కొందరు పెద్దలు కూడా ఆ చర్చలో వున్నారు.

రిచర్డ్ అటెన్‌బరోకు గాంధి మీద చిత్రం తియ్యాలని వుందనీ, దానికి ఆయన స్క్రిప్టు తయారు చేశారనీ, అదెలా వుందో పరిశీలించాలనీ అంతా సమావేశమయాము. విచిత్రమేమంటే, అటెన్‌బరో 1960కి పూర్వం గాంధి గురించి వినవే లేదుట। ఒకసారి ఒక రైలు ప్రయాణంలో కొఠారి అనే ఆయన, గాంధీజీ గురించి చెప్పారట. అప్పట్నుంచీ ఆయనకు గాంధీ మీద చిత్రం తియ్యాలన్న ఊహ కలిగిందట.

రిచర్డ్ గాంధీ మీద గల పుస్తకాలన్నీ చదివారు. మవుంట్‌బాటన్ వంటి ప్రముఖులను

అలాగే కొన్నిరోజులు గడిచాయి. మరో ఆరు నెలలు, కొన్ని సమావేశాలూ అయిన తర్వాత, కొన్ని లక్షల రూపాయల వ్యయం ఖండనిసించిన తర్వాత, ఎలాగైనా ఆరంభించడమే మంచిదని పించింది.

అయితే చర్చల్లో ఈ చిత్రనిర్మాణ వ్యయాన్ని ఎంతవరకూ వీలైతే అంతవరకూ తగ్గించడానికి ప్రయత్నాలు చేశాము. కొన్ని కొన్ని అదనపు ఖర్చులు తగ్గిపోయాయి. అయినా అంత మొత్తం ధనం సేకరించడం అటెన్‌బరోకు కూడా కష్టమే. కొన్ని కొన్ని ఆర్థిక సహాయ సంస్థలతో మాట్లాడి, కొన్ని ఒప్పందాలు చేసుకుని నిర్ణయాలు చేసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ మంత్రులు ప్రధానితోసహా ఒకరోజు సమావేశమైనారు. 'గాంధి' చిత్రానికి భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యాలని ప్రధాని ప్రతిపాదన చేసి, మంత్రివర్గం అనుమతి

'గాంధి' చిత్రనిర్మాణం — ఎమ్.భక్తవత్సల

కలిసి, గాంధీ జీవిత విశేషాలు బాగా తెలుసు

ఈ చర్చల్లో అంత మొత్తమూ భారతదేశం ఇవ్వదు.

తీసుకున్నారు. ఆరు కోట్ల రూపాయలు ఇవ్వ

నవంబరు 1979లో, కేంద్ర సమాచారశాఖ నన్ను ఒక విషయంగా ఢిల్లీ రమ్మని రాసింది. అప్పుడే రిచర్డ్ అటెన్‌బరోకు పరిచయం చేస్తూ, అతని 'గాంధి' చిత్రనిర్మాణం గురించి చర్చ చెయ్యాలని సమాచార శాఖ కోరింది. నాతోపాటు మరికొందరు పెద్దలు కూడా

ఆ చర్చల్లో వున్నారు.

రిచర్డ్ అటెన్‌బరోకు గాంధి మీద చిత్రం తియ్యాలని ఉందనీ, దానికి ఆయన స్క్రిప్టు తయారు చేశారనీ, అదెలా వుందో పరిశీలించాలనీ అంతా సమావేశమయాము. విచిత్రమేమంటే, అటెన్‌బరో 1960కి పూర్వం గాంధి గురించి విననే లేదుట. ఒకసారి ఒక రైలు ప్రయానంలో కొతారి అనే ఆయన గాంధీజీ గురించి చెప్పాడట. అప్పట్నుంచీ ఆయనకు గాంధీ మీద చిత్రం తియ్యాలన్న ఊహ కలిగిందిట.

రిచర్డ్ గాంధీ మీద గల పుస్తకాలన్నీ చదివాడు. మవుంట్‌బాటన్ వంటి ప్రముఖులను కలిసి, గాంధీ జీవిత విశేషాలు బాగా తెలుసుకున్నాడు. భారత ప్రభుత్వంతో చర్చించి, గాంధి చిత్రానికి ఆర్ధిక సహాయం ఆశించి, తన ఉద్దేశాన్ని నెహ్రూజీకి వినిపించాడు. భారతదేశం తన సహకారం అందించగలదని నెహ్రూజీ అన్నారు. కానీ ఏదీ ఖచ్చితంగా రూపం ధరించకముందే ఆయన కన్ను మూయడంతో, ఆ ప్రాజెక్టు వెనకబడింది. అటెన్‌బరో తన చిత్రాలతో బిజీగా వుండడంతో మళ్ళీ ఆ విషయం చర్చకు రాలేదు. కానీ, అటెన్‌బరో స్క్రిప్టుకు మెరుగులు దిద్దుతూనే వున్నాడు, ఆలోచిస్తూనే వున్నాడు.

జనతా ప్రభుత్వం పడిపోయి, తిరిగి ఇందిరాగాంధి ప్రధానిగా వచ్చిన తర్వాత, అటెన్‌బరో తన స్క్రిప్టు గురించి ఆమెకు చెప్పాడు. అతని శ్రద్ధా భక్తులు అందర్నీ ఆకర్షించాయి. ఆర్ధికంగా ఆ పథకాన్ని ఆలోచించారు. ఎన్నో చర్చలు జరిగాయి. ఐతే ఆ పథకానికి 20 మిలియన్ల డాలర్లు ఖర్చవుతుందని అతను అంచనా వేశాడు. దానికి భారత ప్రభుత్వం చేసే సహాయం ఎంతవరకు? దానిమీద మళ్ళీ చర్చలు జరిగాయి.

ఈ చర్చల్లో అంత మొత్తమూ భారతదేశం ఇవ్వదు. అతను తేగలిగేది ఎంత? దాన్నిబట్టి ఆలోచించాలనుకున్నాము. "ఇష్టంలేకపోతే చెప్పండి వెళ్ళిపోతాను" అని అతను అంటూనే వున్నాడు. అలాగే కొన్ని రోజులు గడిచాయి. మరో ఆరునెలలు. కొన్ని సమావేశాలు అయిన తర్వాత, కొన్ని లక్షల రూపాయల వ్యయం ఐందనిపించిన తర్వాత, ఎలాగైనా ఆరంభించడమే మంచిదనిపించింది.

అయితే చర్చల్లో ఈ చిత్రనిర్మాణ వ్యయాన్ని ఎంతవరకూ వీలైతే అంతవరకూ తగ్గించడానికి ప్రయత్నాలు చేశాము. కొన్ని కొన్ని అదనపు ఖర్చులు తగ్గిపోయాయి. అయినా అంత మొత్తం ధనం సేకరించడం అటెన్‌బరోకు కూడా కష్టమే. కొన్ని కొన్ని ఆర్ధిక సహాయ సంస్థలతో మాట్లాడి, కొన్ని ఒప్పందాలు చేసుకుని నిర్ణయాలు చేసుకున్నాడు.

కేంద్ర ప్రభుత్వ మంత్రులు ప్రధానితో సహా ఒకరోజు సమావేశమైనారు. 'గాంధి' చిత్రానికి భారత ప్రభుత్వం ఆర్ధిక సహాయం చెయ్యాలని ప్రధాని ప్రతిపాదన చేసి, మంత్రివర్గం అనుమతి తీసుకున్నారు. ఆరు కోట్ల రూపాయలు ఇవ్వడానికి తీర్మానం జరిగింది. అందులో 5 కోట్లు ప్రభుత్వం భరిస్తుందని, తక్కిన కోటిరూపాయలూ ఎవరైనా ముందుకొచ్చి, పెట్టుబడి పెట్టవచ్చుననీ అనుకున్నారు. కాని ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆ కోటి కూడా ప్రభుత్వమే ఇవ్వడానికి

నిర్ణయం జరిగింది. అటెన్‌బరో లండన్ వెళ్ళడం, అక్కడ 'బిజినెస్' విషయాలు చూసుకుని రావడం, వీటితో మళ్ళీ కొంత ఆలస్యమై, 1980 నవంబర్లో నిర్మాణం ఆరంభమైంది. 1981 ఏప్రిల్ వరకూ జరిగింది.

టెరెన్స్‌క్లెగ్ అనే ఆయన్ని నేను కలిశాను. అతను నిర్మాణ వ్యవహర్త. ప్రతి చిన్న విషయమూ అతను రాసుకున్నాడు. ఉన్నది ఉన్నట్టుగా చెప్పడానికీ, నాటి వాతావరణం కల్పించడానికీ కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నాడు. నిజానికి ఒక బ్రిటిష్ వ్యక్తికి మనదేశపు ఆచార వ్యవహారాలు, అప్పటి వాతావరణమూ క్షుణ్ణంగా తెలియాలంటే ఎంత కాలం కావాలి? కాని, అతను అతని సహాయకులూ స్క్రిప్టులో వున్నదాన్ని యధాతథంగా చూపడానికి ఎంతగానో కృషి చేశారు. ఒక విషయం గ్రహించాను. ఆ యూనిట్‌లో పనిచేసిన ప్రతివాళ్ళూ ప్రొడక్షన్ మేనేజరు దగ్గర్నుంచి, కాఫీబాయ్ వరకూ కూడా అందరిలోనూ ఒక పట్టుదల కనిపించింది. ప్రతివాళ్ళూ దర్శకత్వం, నిర్మాణం, శాఖల్లో ఆరితేరిన వాళ్ళలా కనిపించారు. మన పరిశ్రమ ఆ 'యూనిట్ ' నుంచి, ఈ విషయాన్ని గ్రహించాలని, వాళ్ళ దగ్గర నేర్చుకోవాలనీ నేను అభిప్రాయపడ్డాను.

నిర్మాణం సమయంలో ఒక విషయం చెబుతాను. ఆహారం. నిర్మాణ వ్యవహర్త టెరెన్స్ ఆ ఏర్పాట్లు చూశాడు. మొత్తం బ్రిటిష్ వ్యక్తులకు కావలసిన ఆహారం, నీళ్ళూ కూడా ఇంగ్లండ్ నుంచే వచ్చాయి. వంటవాళ్ళు, తక్కినవాళ్ళూ వచ్చారు. ఎంచేతంటే కొందరికి కొన్ని పడవు. అయిష్టమైనవి కూడా వుంటాయి. ఒక దేశం నుంచి ఇంకో దేశం వచ్చి రాత్రింబగళ్ళు పనిచేస్తున్నప్పుడు, సరైన ఆహారం, అలవాటైన ఆహారం లేకపోతే చాలా ఇబ్బంది. యూనిట్‌లో ఏ ఒక్కరికి సుస్తీ చేసినా, ఆ విభాగం మూలబడుతుంది. అందుకని వాళ్ళకు అలవాటైన ఆహారాన్నే వాళ్ళు తీసుకున్నారు. ఇక్కడ వున్నన్నాళ్ళూ మనదేశానికి సంబంధించిన ఏ ఆహారపదార్థమూ వాళ్ళు ముట్టుకోలేదు. అయితే, ఇది చాలా వింతగానూ, ఎంత వ్యయంతో కూడుకున్నదిగానూ కనిపించవచ్చు. అదంతా వృధా ఖర్చులా అనిపించవచ్చు. కానీ, ఆ విషయంలో లోపం జరిగివుంటే, జాప్యం జరిగి, అనవసరమైన ఖర్చు మరింత పెరగడానికి ఆస్కారం కలిగేదని నేను భావిస్తాను. ప్రతి నిమిషమూ, ప్రతి అడుగు ఫిల్మూ ఎంతో విలువైనది. ఒక గంటకి కొన్నివేల డాలర్ల విలువ. ఈ విలువకి భంగం రాకూడదని టెరెన్స్ ఆ ఏర్పాట్లు చేశాడు. యూనిట్ సభ్యుల్లో డాక్టర్లు, నర్సులూ కూడా వున్నారు.

అనుకున్న పథకం ప్రకారం షూటింగ్ జరిగిపోయిందిగాని, ఒక్క మూడురోజుల పని మాత్రం ఆగిపోయింది. షూటింగ్ తర్వాత జరగవలసిన తంతు అంతా లండన్‌లోనే జరిగింది. డెవలెపింగ్, రష్ ప్రింటింగ్, ఎడిటింగ్ – అంతా. మధ్యలో ఒకసారి వచ్చి బెంగుళూరు ప్రాంతాల్లో ఆ మిగిలిపోయిన ఆ మూడురోజుల పనీ పూర్తి చేసుకున్నా అటెన్‌బరో.

పాత్రల రూపకల్పనల్లో వివిధ కోణాల్లో ఎవరెవరు ఎలావుంటారు, వాళ్ళ భంగిమలు ఎలా వుంటాయి అన్నీ వివరంగా ఆల్బంస్‌లో చిత్రీకరించుకున్నారు. యుక్తవయసు నుంచి, వృద్ధాప్యం వరకూ గాంధి పాత్రను పోషించడంలో బెన్‌కింగ్ స్లే తీసుకున్న శ్రద్ధ, చూపిన భక్తీ ఇంతా అంతా కాదు.

అయితే స్క్రిప్టులో కొంత లోపం కనిపించిందని చదివినప్పుడు అందరమూ అభిప్రాయపడ్డాము. కానీ గాంధి వంటి వ్యక్తి జీవితాన్ని పూర్తిగా చిత్రంలో చూపడం సాధ్యంకాని విషయం. ముఖ్యమైన ఘట్టాలే తీసుకోవలసి వస్తుంది. పైగా ఇది గాంధి కథ కావడంతో, దాదాపు ప్రతి ఫ్రేములోనూ ఆయన కనిపించాలి. మరికొన్ని పాత్రలు కనిపించలేదన్న విమర్శ వున్నా, దానికోసం చూస్తే చిత్రం నిడివి బాగా పెరగాల్సి వస్తుంది.

జనసందోహంగల దృశ్యాలు గాంధి చిత్రంలో వున్నంత నిర్దుష్టంగా మరే చిత్రంలోనూ లేవని నా అభిప్రాయం. అన్నివేలమంది వున్నా కూడా వాళ్ళందరూ దృశ్యంలో ఐక్యం ఐ కనిపించడం గొప్ప విషయం. మరీ ముఖ్యంగా జలియన్‌వాలాబాగ్ దృశ్యం గురించి చెప్పుకోవాలి.

మన ప్రధాని, చిత్ర నిర్మాణానికి ముందే ఓ మాట గట్టిగా చెప్పారు. గాంధి చిత్రం 'డాక్యుమెంటరీ' చిత్రం కాదని పదేపదే చెప్పమన్నారు. పూర్తిగా స్క్రిప్టు విన్న తర్వాత, గాంధి, కస్తూరిబా మధ్యగల దృశ్యాలు బాగా ఆప్యాయంగా వుండాలని సూచించారు.

ప్రపంచం మొత్తం మీద ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తున్న కొలంబియా పిక్చర్స్ ఇంటర్నేషనల్ పబ్లిసిటీ చెయ్యడంలో సిద్ధహస్తులు. మంచి మంచి పత్రాలు వేశారు.

ఆరంభకాలంలో ఎలాటి విమర్శలు వచ్చినా. 'గాంధి' చిత్రం చూసిన తర్వాత అందరూ హర్షించారు. గాంధి పేరు విన్న ప్రతివాళ్ళూ ఈ చిత్రం చూస్తారు. ఒక గొప్ప కళాఖండం చూశామనే తృప్తి చెందుతారు.

నిర్మాణ దర్శకత్వ బాధ్యతలు రిచెర్డ్ అటెన్‌బరో వహించిన ఈ చిత్రాన్ని బిల్లీ విలియంస్, రోనీ టేలర్‌లు చిత్రీకరించారు. రెండో యూనిట్ దర్శకుడు, ఛాయాగ్రాహకుడూ గోవింద నిహలాని. రవిశంకర్ సంగీత దర్శకత్వం వహించారు. ఆర్కెస్ట్రా జార్జి ఫెంటన్ నిర్వహించారు. కొందరు బ్రిటిష్ పాత్రధారులతోపాటు, శ్రీరామ్ లాగూ, అమ్రేష్‌పురి, ఓమ్ పురి, రోషన్ సేత్ మొదలైన మన నటులూ పాత్రలు ధరించారు. గాధి పాత్రను బెన్‌కింగ్‌స్లే, కస్తూరిబా పాత్రను రోహిణి హట్టంగడీ నిర్వహించారు.

COMMENTS